रजिस्ट्री सं डी–२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి-221

Price: Rs. 5.00 Paise.
మూల్యము: రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ
भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | सोमवार | २८ सितंबर, १९९२ | ६ अश्विन, १९१४ शक | खंड ७ |
| No. 1 | New Delhi | Monday | 28th September, 1992 | 6th Aswin, 1914 Saka | Vol. 7 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 28వ సెప్టెంబరు, 1992 | 6 ఆశ్వయుజ, 1914 శక | సంపుటము 7 |

MINISTRY OF LAW AND JUSTICE

(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 16th December, 1991/21st Agrahayan, 1913 Saka

The translations in Telugu of the following, namely:-

(1) The Official Secrets Act, 1923 (Act 19 of 1923)
(2) The Special Marriage Act, 1954 (Act 43 of 1954)
(3) The Essential Commodities Act, 1955 (Act 10 of 1955)
(4) The Essential Commodities (Special Provisions) Act, 1981 (Act 18 of 1981); and
(5) The Prevention of Corruption Act, 1988 (Act 49 of 1988) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

### [శాసన నిర్మాణ విభాగము]

న్యూఢిల్లీ, 16 డిసెంబరు, 1991/21 అగ్రహాయన 1913 శక.

ఈ క్రింది చట్టములు అనగా:-

(1) ది అఫిషియల్ సీక్రెట్స్ యాక్టు, 1923 (1923 లోని 19వ చట్టము).
(2) ది స్పెషల్ మ్యారేజ్ యాక్టు, 1954 (1954 లోని 43వ చట్టము).
(3) ది ఎస్సెన్‌షియల్ కమాడిటీస్ యాక్టు, 1955 (1955 లోని 10వ చట్టము).
(4) ది ఎస్సెన్‌షియల్ కమాడిటీస్ (స్పెషల్ ప్రావిజన్స్) యాక్టు, 1981 (1981 లోని 18వ చట్టము); మరియు
(5) ది ప్రివెన్షన్ అఫ్ కరప్షన్ యాక్టు, 1988 (1988 లోని 49వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములు ఆ చట్టములకు ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# అధికారిక రహస్యముల చట్టము, 1923.

(1923 లోని 19వ చట్టము)

(2 ఏప్రిల్, 1923)

అధికారిక రహస్యములకు సంబంధించిన శాసనమును ఏకీకరించుటకును సవరించుటకును అయిన చట్టము.

అధికారిక రహస్యములకు సంబంధించిన శాసనమును ఏకీకరించుట మరియు సవరించుట ఉపయుక్తమైనందున;

ఈ క్రింది విధముగా శాసనము చేయనైనది:-

1. (1) ఈ చట్టమును అధికారిక రహస్యముల చట్టము, 1923 అని పేర్కొనవచ్చును. సంగ్రహ నామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును మరియు భారతదేశము వెలుపల ఉన్నట్టి ప్రభుత్వ సేవకులకును, భారతదేశ పౌరులకును కూడ వర్తించును.

2. ఈ చట్టములో విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(1) ప్రభుత్వమునకు చెందిన స్థలమును గూర్చిన ఏ నిర్దేశమునందైనను, ఆ స్థలము వాస్తవముగా ప్రభుత్వమునందు నిహితమైనదైనను కాకున్నను, ఏదేని ప్రభుత్వ శాఖ ఆక్రమణలో నున్న స్థలము చేరియుండును;

(2) సంసూచించుట లేక స్వీకరించుట అను పదములను గూర్చిన నిర్దేశములలో-పూర్తిగానైనను కొంత అయినను, మరియు స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు, దస్తావేజు లేక సమాచారమును మాత్రమే లేదా దాని సారాంశము, ఫలితార్థము లేక వర్ణనను మాత్రమే సంసూచించినను లేక స్వీకరించినను-అట్టి ఏ సంసూచించుట అయినను స్వీకరించుట అయినను చేరియుండును; ఏదేని స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు, లేక దస్తావేజును పొందుట లేక అట్టిపెట్టుకొనుట అను పదబంధములను గూర్చిన నిర్దేశములలో, పూర్తిగానైనను కొంత అయినను ఏదేని స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు, లేక దస్తావేజును నకలు చేయుట లేక నకలు చేయించుట చేరియుండును; ఏదేని స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు లేక దస్తావేజును సంసూచించుట అను పదమును గూర్చిన నిర్దేశములో ఆ స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు లేక దస్తావేజును అంతరణ చేయుట లేక సంక్రమింపజేయుట చేరియుండును;

(3) "దస్తావేజు" అను పదపరిధిలో దస్తావేజులోని భాగము చేరియుండును;

(4) "మోడల్" అను పదపరిధిలో డిజైను, ప్యాటర్ను మరియు నమూనా చేరియుండును;

(5) "యుద్ధసామగ్రి" అను పదబంధ పరిధిలో యుద్ధములో ఉపయోగించుటకు ఉద్దేశించిన లేక అనుకూలపరచిన ఏదేని ఓడ, జలాంతర్గామి, వాయుయానము, ట్యాంకు లేక అటువంటి ఇంజను, ఆయుధములు మరియు మందుగుండు సామగ్రి, తార్పిడో, లేక మందుపాతర పూర్తిగా గాని అందు కొంత గాని, మరియు అట్లు ఉపయోగించుటకై ఉద్దేశించిన -వాస్తవికమైనదైనను ప్రతిపాదించినదైనను - ఏదేని ఇతర వస్తువు, సామగ్రి లేక సాధనము చేరియుండును;

(6) "ప్రభుత్వాధీన పదవి" అను పదబంధ పరిధిలో, ప్రభుత్వము యొక్క ఏదేని శాఖలోని లేక అట్టి శాఖ క్రింది ఏదేని పదవి లేక ఉద్యోగము చేరియుండును;

(7) "ఫోటోగ్రాఫు" అను పదబంధపరిధిలో కడుగని ఫిల్ము, లేక ప్లేటు చేరియుండును;

(8) "నిషిద్ధ స్థలము" అనగా-

(ఏ) ప్రభుత్వమునకు చెందిన లేక ప్రభుత్వము యొక్క లేక ప్రభుత్వము తరఫున ఆక్రమణలోనున్న ఏదేని రక్షణకు సంబంధించిన నిర్మాణము, ఆయుధశాల, నౌకా, సైనిక లేక వైమానిక బలసంస్థ లేక స్టేషను, మందుపాతర, మందుపాతర క్షేత్రము, శిబిరము, ఓడ లేక వాయుయానము, అట్లు చెందిన లేక ఆక్రమణలో నున్న ఏదేని సైనిక టెలిగ్రాఫు లేక టెలిఫోను, అట్లు చెందిన లేక ఆక్రమణలోనున్న ఏదేని వైర్‌లెస్ లేక సిగ్నల్ స్టేషను లేక కార్యాలయము, మరియు అట్లు చెందిన లేక ఆక్రమణలోనున్న ఏదేని యుద్ధ సామగ్రిని లేక అందుకు సంబంధించిన ఏవేని స్కెచ్‌లను, ప్లానులను, మోడళ్లను లేక దస్తావేజులను నిర్మించు, మరమ్మతు చేయు, తయారుచేయు లేక నిలువచేయు ప్రయోజనము కొరకు, లేక యుద్ధ సమయములో ఉపయోగపడు లోహములను, చమురును లేక ఖనిజములను పొందు ప్రయోజనము కొరకు ఉపయోగించెడి ఏదేని ఫ్యాక్టరీ, నౌకాంగణము (డాక్‌యార్డు) లేక ఇతర స్థలము;

(బి) ప్రభుత్వమునకు చెందని ఏ స్థలములో ఏదేని యుద్ధ సామగ్రిని, లేక అందుకు సంబంధించిన ఏవేని స్కెచ్‌లను, మోడళ్లను, ప్లానులను లేక దస్తావేజులను ప్రభుత్వముతో లేక ప్రభుత్వము తరఫున ఎవరేని వ్యక్తితోచేసికొనిన కాంట్రాక్టు క్రింద గాని అన్యథాగాని ప్రభుత్వము తరఫున తయారు చేయుట, మరమ్మతు చేయుట, పొందుట లేక నిలువచేయుట జరుగుచున్నదో అట్టి ఏదేని స్థలము;

(సి) ప్రభుత్వమునకు చెందిన లేక తత్సమయమున ప్రభుత్వ ప్రయోజనముల కొరకు ఉపయోగించుచున్న ఏ స్థలమును, కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, దానికి సంబంధించిన సమాచారము లేక దానికి చెరుపు కలుగుట శత్రువుకు ఉపయోగపడగలదను ఆధారముపై, ఈ చట్టము నిమిత్తము ఒక నిషిద్ధ స్థలముగా ప్రకటించినదో మరియు ఆంగ్లభాషలోను స్థానిక భాషలోను దానికి సంబంధించిన అధిసూచన ప్రతి ఏ స్థలమునకు అంటించడమైనదో అట్టి ఏదేని స్థలము;

(డి) ఏ రైలుమార్గము, రోడ్డు, దారి, లేక కాలువ లేక ఇతర భూమార్గ లేక జలమార్గ సంచార సాధనములకు (వాటిలో భాగముగానున్న లేక వాటికి సంబంధించిన ఏవేని నిర్మాణములు లేక కట్టడములతో సహా) సంబంధించిన, లేక గ్యాసు, నీరు లేక విద్యుత్ నిర్మాణముల కొరకుగాని సార్వజనికమైనటువంటి ఇతర నిర్మాణముల కొరకుగాని ఉపయోగించెడి ఏ స్థలమునకు సంబంధించిన, లేక ఏదేని యుద్ధసామగ్రి, లేక అందుకు సంబంధించిన ఏవేని స్కెచ్‌లు, మోడళ్లు, ప్లానులు లేక దస్తావేజులు ప్రభుత్వము తరఫున కాకుండ ఇతర విధముగా తయారుచేసెడి, మరమ్మతు చేసెడి లేక నిలువ చేసెడి ఏ స్థలమునకు సంబంధించిన సమాచారము లేక దానిని నాశముచేయుట లేక దానికి ఆటంకము కలిగించుట లేక దానితో జోక్యము కలిగించు కొనుట శత్రువుకు ఉపయోగపడగలదను ఆధారముపై, కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్టము నిమిత్తము తత్సమయమున నిషిద్ధ స్థలముగా ప్రఖ్యానించినదో మరియు ఆంగ్ల భాషలోను, స్థానిక భాషలోను దానికి సంబంధించిన అధిసూచన ప్రతి నొక దానిని అంటించినదో అట్టిది-

అని అర్థము.

(9) "స్కెచ్" అను పదపరిధిలో ఏదేని ఫోటోగ్రాఫు లేక ఏదేని స్థలమునుగాని వస్తువునుగాని చిత్రించు ఇతర పద్ధతి చేరియుండును;

(10) "పోలీసు సూపరింటెండెంటు" అను పదబంధ పరిధిలో అటువంటి లేక అంతకంటె ఉన్నతమైన హోదాగల ఎవరేని పోలీసు అధికారి, మరియు ఈ చట్టము నిమిత్తము కేంద్ర ప్రభుత్వము ఏ వ్యక్తికి పోలీసు సూపరింటెండెంటు అధికారములను ఒసగినదో ఆ వ్యక్తి చేరియుండును.

గూఢచారి పాత్రవహించి నందుకు శాస్తులు.

3. (1) ఏ వ్యక్తియైనను, రాజ్య భద్రతకుగాని హితములకుగాని భంగకరమగు ఏదేని ప్రయోజనము కొరకు–

(ఏ) ఏదేని నిషిద్ధ స్థలము సమీపమునకు పోవుచో, దానిని తనిఖీ చేయుచో, దాని గుండా వెళ్ళుచో లేక దాని సమీపమున ఉండుచో లేక అందు ప్రవేశించుచో; లేక

(బీ) ప్రత్యక్షముగా గాని పరోక్షముగా గాని శత్రువుకు ఉపయోగపడుటకు వీలుకలిగించునట్లుగా లేక ఉపయోగపడగల లేక ఉపయోగపడవలెనను ఉద్దేశముతో ఏదైన స్కెచ్, ప్లాన్, మోడల్, లేక నోటు తయారుచేయుచో; లేక

(సీ) ప్రత్యక్షముగా గాని పరోక్షముగా గాని శత్రువుకు ఉపయోగపడుటకు వీలుకలిగించునట్లుగా లేక ఉపయోగపడగల, లేక ఉపయోగపడవలెనను ఉద్దేశముతో, లేక దేనిని వెల్లడి చేయుటవలన భారతదేశము యొక్క సార్వభౌమతకు మరియు అఖండతకు, రాజ్య భద్రతకు లేక విదేశీ రాజ్యములతో స్నేహ సంబంధములకు బహుశః భంగము వాటిల్లగలదో అట్టి ఏదేని విషయమునకు సంబంధించినట్టి, ఏదేని రహస్య అధికారిక సంకేతమును, లేక సంకేత పదమును లేక ఏదేని స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు లేక నోటు లేక ఇతర దస్తావేజును లేక సమాచారమును పొందుచో, సేకరించుచో, రికార్డుచేయుచో లేక ప్రచురించుచో లేక ఎవరేని ఇతర వ్యక్తికి సంసూచించుచో;

అతడు, ఆ అపరాధమును ఏదేని రక్షణకు సంబంధించిన నిర్మాణము, ఆయుధశాల, నౌకా, సైనిక లేక వైమానిక బలసంస్థ లేక స్టేషను, మందుపాతర, మందుపాతర క్షేత్రము, ఫ్యాక్టరీ, నౌకాంగణము, (డాక్‌యార్డు) శిబిరము, ఓడ లేక వాయుయానమునకు సంబంధించి, లేక ఇతర విధముగా ప్రభుత్వ నౌకా, సైనిక లేక వైమానిక బల వ్యవహారములకు సంబంధించి లేక ఏదేని రహస్య అధికారిక సంకేతమునకు సంబంధించి చేసిన యెడల, పదునాలుగు సంవత్సరములదాక ఉండగల, మరియు ఇతర సందర్భములలో మూడు సంవత్సరములదాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపదగియుండును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధమునకై అభియోగము తెచ్చిన మీదట, నిందితుడు రాజ్య భద్రతకుగాని హితములకుగాని భంగకరమగు ప్రయోజనమును తెలుపు వైఖరిగల ఏదేని ప్రత్యేక కార్యమును చేసినాడని నిరూపించుట ఆవశ్యకముకాదు; అతనిపట్ల అట్టి కార్యమేదియు రుజువు కాకపోయి నప్పటికిని, కేసు పరిస్థితులనుబట్టి గాని రుజువైన అతని నడవడిని లేక అందరెరిగిన అతని శీలమునుబట్టి గాని అతని ప్రయోజనము రాజ్య భద్రతకు లేక హితములకు భంగకరమైన ప్రయోజనమైయుండెనని కాన్పించుచో అతనిపై దోషస్థాపన చేయ వచ్చును; మరియు ఏదేని నిషిద్ధ స్థలమునకు సంబంధించిన లేక అందు ఉపయోగించిన లేక అట్టి స్థలములోని దేనికైనను సంబంధించిన ఏదేని స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు, దస్తావేజు లేక సమాచారము లేదా ఏదేని రహస్య అధికారిక సంకేతము, లేక సంకేత పదము శాసనసమ్మత ప్రాధికారము క్రింద వ్యవహరించుచున్న వ్యక్తికానట్టి వ్యక్తి తయారుచేసియుండి, పొందియుండి, సేకరించియుండి, రికార్డు చేసియుండి, ప్రచురించియుండి లేక సంసూచించియుండి, కేసు పరిస్థితులనుబట్టిగాని రుజువైన అతని నడవడిని లేక అందరెరిగిన అతని శీలమునుబట్టిగాని అతని ప్రయోజనము రాజ్య భద్రతకు లేక హితములకు భంగకరమైన ప్రయోజనమై యుండెనని కాన్పించుచో అట్టి స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు, దస్తావేజు,

సమాచారము, సంకేతము లేక సంకేత పదము రాజ్య భద్రతకు గాని లేక హితములకు గాని భంగకరమైన ప్రయోజనము కొరకు తయారుచేసినట్లు, పొందినట్లు, సేకరించినట్లు, రికార్డుచేసినట్లు, ప్రచురించినట్లు లేక సంసూచించినట్లు పురోభావన చేయవలెను.

విదేశీ ఏజెంట్లతో సంబంధములు కలిగియుండుట కొన్ని అపరాధములు చేసినట్లు సాక్ష్యమగును.

4. (1) 3వ పరిచ్ఛేదము క్రింద ఏదేని అపరాధమునకై ఎవరేని వ్యక్తిపై గల ఏదేని చర్యలో, అతడు భారత దేశములోపలగాని వెలుపలగాని ఎవరేని విదేశీ ఏజెంటుతో సంబంధము కలిగియున్నాడను లేక సంబంధము కలిగియుండుటకు ప్రయత్నించినాడను సంగతి, అతడు ప్రత్యక్షముగాగాని పరోక్షముగాగాని శత్రువుకు ఉపయోగపడుటకు వీలుకలిగించునట్లుగా, లేక ఉపయోగపడగల, లేక ఉపయోగపడవలెనను ఉద్దేశముతో సమాచారమును, రాజ్య భద్రతకు లేక హితములకు భంగకరమగు ప్రయోజనము కొరకు పొందినాడని లేక పొందుటకు ప్రయత్నించినాడని రుజువుచేయు ప్రయోజనము కొరకు సంబద్ధమైనదగును.

(2) ఈ పరిచ్ఛేదము నిమిత్తము, అయితే, పై నిబంధనల వ్యాపకలకు భంగము కలుగకుండ,–

(ఏ) ఏ వ్యక్తియైనను–

(i) భారతదేశములోపలగాని వెలుపలగాని ఎవరేని విదేశీ ఏజెంటు నివాస స్థలమును సందర్శించినచో, లేక ఎవరేని విదేశీ ఏజెంటుతో సాహచర్యము చేసినచో లేక అట్టి ఏజెంటుతో కూడినచో, లేక

(ii) భారతదేశములోపలగాని వెలుపలగాని ఎవరేని విదేశీ ఏజెంటు పేరు లేక చిరునామా లేక అట్టి ఏజెంటును గురించిన ఏదేని ఇతర సమాచారము అతని వద్ద ఉన్నచో లేక ఎవరేని ఇతర వ్యక్తి నుండి పొందినచో,

అతడు విదేశీ ఏజెంటుతో సంబంధము కలిగియున్నట్లు పురోభావన చేయవచ్చును;

(బీ) "విదేశీ ఏజెంటు" అను పదబంధపరిధిలో రాజ్య భద్రతకుగాని హితములకుగాని భంగకరమగు ఏదేని కార్యమును, భారతదేశములోపల లేక వెలుపల చేయు నిమిత్తము ఒక విదేశీ శక్తి ప్రత్యక్షముగాని పరోక్షముగాని నియోగించినట్టి లేక నియోగించియుండినట్టి లేక అట్లు నియోగింపబడియున్నాడని లేక నియోగింపబడియుండినాడని అనుమానించుటకు యుక్తమైన ఆధారములున్నట్లు కాన్పించునట్టి లేక ఒక విదేశీ శక్తి హితములకొరకై అట్టి కార్యమును భారతదేశము లోపలగాని వెలుపలగాని చేసినట్టి లేక చేయుటకు ప్రయత్నించినట్టి లేక చేసినట్లు లేక చేయుటకు ప్రయత్నించినట్లు యుక్తరీతిని అనుమానించినట్టి ఎవరేని వ్యక్తి చేరియుండును;

(సీ) భారతదేశములోపలగాని వెలుపలగాని ఒక విదేశీ ఏజెంటుకొరకు ఉద్దేశించిన సంసూచనలను స్వీకరించుటకై ఉపయోగించినదని అనుమానించుటకు యుక్తమైన ఆధారములున్నట్లు కాన్పించు చిరునామాను లేక ఒక విదేశీ ఏజెంటు నివసించుచుండునట్టి లేక సంసూచనలు ఇచ్చు లేక స్వీకరించు నిమిత్తము రాకపోకలు జరుపుచుండునట్టి లేక అతడు ఏదేని వర్తకమును సాగించుచుండునట్టి ఏదేని చిరునామాను విదేశీ ఏజెంటు చిరునామా అనియు అట్టి చిరునామాకు పంపిన సంసూచనలను విదేశీ ఏజెంటుకు చేసిన సంసూచనలు అనియు పురోభావన చేయవచ్చును.

సమాచారమును అక్రమముగా సంసూచించుట మొదలగునవి.

5. (1) ఏ వ్యక్తియైనను, ఏదేని నిషిద్ధ స్థలమునకు సంబంధించిన లేక అందు ఉపయోగించిన లేక అట్టి స్థలములోనిదేనికైనను సంబంధించిన, లేక ప్రత్యక్షముగగాని పరోక్షముగగాని శత్రువుకు సహాయపడగల, లేక దేనిని వెల్లడి

చేయుటవలన భారతదేశముయొక్క సార్వభౌమాతకు మరియు అఖండతకు, రాజ్యభద్రతకు లేక విదేశీ రాజ్యములతో స్నేహ సంబంధములకు బహుశ: భంగము వాటిల్లగలదో అట్టి ఏదేని విషయమునకు సంబంధించిన, లేక ఈ చట్టమును ఉల్లంఘించి తయారుచేసిన లేక పొందిన, లేక ప్రభుత్వాధీన పదవిని కలిగియున్న ఎవరేని వ్యక్తి తనకు విశ్వాస పూర్వకముగా అప్పగించిన, లేక ప్రభుత్వాధీన పదవిని కలిగియున్న లేక కలిగియుండిన వ్యక్తిగా, లేక ప్రభుత్వము తరఫున చేసికొనిన ఒక కాంట్రాక్టు కలిగియున్న లేక కలిగియుండిన వ్యక్తిగా, లేక అట్టి పదవినిగాని కాంట్రాక్టునుగాని కలిగియున్న లేక కలిగియుండిన వ్యక్తి క్రింద నియోగించబడియున్న లేక యుండిన వ్యక్తిగా తన హోదానుబట్టి తాను పొందిన, లేక తన అందుబాటులోనికి వచ్చియుండిన ఏదేని రహస్య అధికారిక సంకేతమును, లేక సంకేత పదమును, లేక ఏదేని స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు, దస్తావేజు లేక సమాచారమును తన స్వాధీనమునందు లేక నియంత్రణలో కలిగియుండి–

(ఏ) ఆ సంకేతమును, సంకేత పదమును, స్కెచ్, ప్లాన్, మోడల్, నోటు, దస్తావేజు లేక సమాచారమును ఎవరికి సంసూచించుటకు తనకు ప్రాధికారమొసగన్నైనదో అట్టివ్యక్తికిగాని న్యాయస్థానముగాని రాజ్య హితముల దృష్ట్యా ఎవరికి సంసూచించుట తన కర్తవ్యమైయున్నదో అట్టి వ్యక్తిగాని కానట్టి ఎవరేని ఇతర వ్యక్తికి బుద్ధి పూర్వకముగా సంసూచించుచో; లేక

(బి) తన స్వాధీనములోనున్న సమాచారమును ఏదేని విదేశీ శక్తి మేలుకొరకు, లేక రాజ్య భద్రతకు భంగకరమగునట్టి ఏదేని ఇతర రీతిగా ఉపయోగించుచో; లేక

(సి) ఆ స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు లేక దస్తావేజును అట్టి పెట్టుకొనుటకు తనకు హక్కులేనపుడు లేక అట్టిపెట్టుకొనుట తన కర్తవ్యమునకు విరుద్ధమైనపుడు దానిని తన స్వాధీనములోగాని నియంత్రణలోగాని అట్టిపెట్టుకొనుచో లేక దానిని వాపసు చేయుటను లేక వ్యయనము చేయుటను గురించి శాసనసమ్మత ప్రాధికారి జారీచేసిన ఆదేశములనన్నింటిని బుద్ధిపూర్వకముగా పాటించనిచో; లేక

(డి) ఆ స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు, దస్తావేజు రహస్య అధికారిక సంకేతము, లేక సంకేత పదము లేక సమాచారమును గురించి యుక్తమైన జాగ్రత్త తీసుకొననిచో, లేక దాని భద్రతకు అపాయము కలిగించునట్లుగా ప్రవర్తించుచో,

అతడు ఈ పరిచ్ఛేదము క్రింది అపరాధము చేసినవాడగును.

(2) ఏ వ్యక్తియైనను, ఏదేని రహస్య అధికారిక సంకేతము, లేక సంకేత పదము లేక ఏదేని స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు, దస్తావేజు లేక సమాచారమును తాను స్వీకరించినపుడు, ఈ చట్టమును ఉల్లంఘించి అది సంసూచింప బడినదని తెలిసియుండి లేక అట్లు విశ్వసించుటకు యుక్తమైన కారణము కలిగియుండి ఆ సంకేతమును, సంకేత పదమును లేక స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు, దస్తావేజు లేక సమాచారమును స్వచ్ఛందముగా స్వీకరించుచో అతడు ఈ పరిచ్ఛేదము క్రింది అపరాధము చేసినవాడగును.

(3) ఏ వ్యక్తియైనను, యుద్ధసామగ్రికి సంబంధించిన ఏదేని స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు, దస్తావేజు లేక సమాచారమును తన స్వాధీనమునందు కలిగి యుండి దానిని ఏదేని విదేశీ శక్తికిగాని, రాజ్య భద్రతకు లేక హితములకు భంగకర మగు ఏదేని ఇతర రీతిగాగాని ప్రత్యక్షముగ లేక పరోక్షముగా సంసూచించుచో, అతడు, ఈ పరిచ్ఛేదము క్రింది అపరాధము చేసినవాడగును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింది ఏదేని అపరాధమును చేసిన ఏ వ్యక్తియైనను, మూడు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో లేక జుర్మానాతో లేక రెండింటితో శిక్షింపదగియుండును.

యూనిఫారములను ప్రాధికారము లేకుండ ఉపయోగించుట, రిపోర్టులను తారుమారు చేయుట, కూటరచన, ప్రతిరూపణము మరియు తప్పుడు దస్తావేజులు.

6. (1) ఏ వ్యక్తియైనను, ఏదేని నిషిద్ధ స్థలములో ప్రవేశమును పొందు నిమిత్తము లేక అట్టి స్థలములో ప్రవేశమును పొందుటకు ఎవరేని ఇతర వ్యక్తికి సహాయముచేయు నిమిత్తము లేక రాజ్య భద్రతకు భంగకరమగు ఏదేని ఇతర ప్రయోజనము కొరకు—

(ఏ) ఏదేని నౌకా, సైనిక, వైమానిక బలముల యూనిఫారమును, పోలీసు లేక ఇతర అధికారిక యూనిఫారమును, లేక మోసగించుటకు వీలుకలిగించునట్లుగా దానిని పోలియున్నట్టి ఏదేని యూనిఫారమును శాసనసమ్మతమైన ప్రాధికారము లేకుండ ఉపయోగించునో, లేక ధరించునో, లేక తాను అట్టి ఏదేని యూనిఫారమును ఉపయోగించుటకు లేక ధరించుటకు హక్కుకలిగియున్న లేక కలిగియుండిన వ్యక్తినని తప్పుడుగా చెప్పుకొనినచో; లేక

(బీ) వాఙ్మూలపమునగాని వ్రాతమూలకముగాని ఏదేని ప్రఖ్యానములో, లేక దరఖాస్తులో లేక తాను లేక తన తరఫున సంతకము చేసిన ఏదేని దస్తావేజులో ఎరిగియుండి ఏదేని అబద్ధము చెప్పునో, లేక ఏదేని చెప్పకుండ ఉండునో; లేక అట్టి ఏదేని అబద్ధము చెప్పుటకు లేక ఏదేని చెప్పకుండుటకు మౌనానుకూలతను చూపునో; లేక

(సీ) (ఈ పరిచ్ఛేదములో ఇటు పిమ్మట అధికారిక దస్తావేజు అని పేర్కొనిన) ఏదేని పాస్‌పోర్టును లేక నౌకా, సైనిక, వైమానికబలములకు, పోలీసుకు చెందిన లేక అధికారికమైన పాస్‌ను, పర్మిటును, *సర్టిఫికేటును, లైసెన్సును లేక అటువంటి ఇతర దస్తావేజును కూటరచన చేయునో, మార్చునో, లేక దానిని అక్రమముగా దిద్దునో లేక అట్లు ఏదేని కూటరచన చేసిన, మార్చిన లేక అక్రమమైన అధికారిక దస్తావేజును ఎరిగియుండియు ఉపయోగించునో లేక తన స్వాధీనమునందు కలిగియున్నచో; లేక

(డీ) ప్రభుత్వాధీన పదవియందున్న వ్యక్తిగా లేక అట్టి పదవియందున్న వ్యక్తిచే నియోగించబడిన వ్యక్తిగా లేక ఏదేని అధికారిక దస్తావేజును లేక రహస్య అధికారిక సంకేతమును, లేక సంకేత పదమును తగురీతిగా జారీచేసిన లేక సంసూచించిన వ్యక్తిగా లేక వ్యక్తికానివాడుగా ప్రతిరూపణము చేయునో లేక తాను అట్టి వ్యక్తినని తప్పుడుగా చెప్పుకొనునో, లేక ఏదేని అధికారిక దస్తావేజును, రహస్య అధికారిక సంకేతమును లేక సంకేత పదమును తన కొరకే గాని ఎవరేని ఇతర వ్యక్తి కొరకు గాని పొందు ఉద్దేశముతో ఎరిగియుండియు ఏదేని అబద్ధము చెప్పునో; లేక

(ఈ) ఏదేని ప్రభుత్వ శాఖయొక్క లేక దానికి చెందిన, లేక ఏదేని ప్రభుత్వ శాఖగాని, ప్రభుత్వము నియమించిన లేక ప్రభుత్వ ప్రాధికారము క్రింద వ్యవహరించుచున్న ఏదేని దౌత్య, నౌకా, సైనిక లేక వైమానిక బలముల ప్రాధికారిగాని ఉపయోగించిన, తయారుచేసిన, లేక సమకూర్చిన ఏదేని అచ్చుదిమ్మెను, ముద్రను లేక స్టాంపును లేక మోసగించుటకు వీలుకలిగించునట్లుగా అట్టి అచ్చుదిమ్మెను, ముద్రను లేక స్టాంపును పోలియుండునట్టి ఏదేని అచ్చుదిమ్మెను, ముద్రను లేక స్టాంపును ఆ ప్రభుత్వ శాఖనుండి గాని సంబంధించిన ప్రాధికారి నుండి గాని ప్రాధికారము పొందకుండ ఉపయోగించునో, లేక తన స్వాధీనమునందు లేక తన నియంత్రణలో కలిగియున్నచో లేక అట్టి ఏదేని నకిలీ అచ్చుదిమ్మెను, ముద్రను లేక స్టాంపును చేయునో లేక అట్టి ఏదేని నకిలీ అచ్చుదిమ్మెను, ముద్రను లేక స్టాంపును తన స్వాధీనము నందు లేక తన నియంత్రణలో కలిగియున్నచో;

అతడు ఈ పరిచ్ఛేదము క్రింది అపరాధము చేసిన వాడగును.

---

*ధ్రువపత్రము.

(2) ఏ వ్యక్తియైనను, రాజ్య భద్రతకు భంగకరమగు ఏదేని ప్రయోజనము కొరకు—

(ఏ) పూర్తిచేసినదైనను కాకున్నను లేక ఉపయోగించుటకు జారీచేసినదైనను కాకున్నను ఏదేని అధికారిక దస్తావేజును, అట్టిపెట్టుకొనుటకు తనకు హక్కు లేనపుడు లేక అట్టిపెట్టుకొనుట తన కర్తవ్యమునకు విరుద్ధమైనపుడు అట్లు అట్టిపెట్టు కొనుచో, లేక దానిని వాపసుచేయుట లేక వ్యయనము చేయుటను గురించి ఏదేని ప్రభుత్వ శాఖగాని లేక అట్టి శాఖ ప్రాధికార మొసగిన ఎవరేని వ్యక్తిగాని జారీచేసిన ఏవేని ఆదేశములను బుద్ధిపూర్వకముగ పాటించనిచో; లేక

(బి) తాను మాత్రమే ఉపయోగించుటకు జారీయైన అధికారిక దస్తావేజును ఎవరేని ఇతర వ్యక్తి స్వాధీనమునందు కలిగియుండుటకు అనుమతించుచో లేక అట్లు జారీచేసిన ఏదేని రహస్య అధికారిక సంకేతమును లేక సంకేత పదమును సంసూచించుచో, లేక తాను కాకుండ ఎవరేని ఇతర వ్యక్తి ఉపయోగించుటకై జారీచేసిన ఏదేని అధికారిక దస్తావేజును లేక రహస్య అధికారిక సంకేతమును లేక సంకేత పదమును శాసన సమ్మతమైన ప్రాధికారముగాని కారణముగాని లేకుండ తన స్వాధీనమునందు కలిగియున్నచో, లేక దొరికినందు వలనగాని అన్యథాగాని ఏదేని దస్తావేజు స్వాధీనమును పొందిన మీదట దానిని, ఎవరు జారీచేసినారో లేక ఎవరు ఉపయోగించుట కొరకు జారీచేసినారో ఆ వ్యక్తికి లేక ప్రాధికారికి లేక ఎవరేని పోలీసు అధికారికి దానిని బుద్ధిపూర్వకముగా తిరిగి ఇచ్చివేయనిచో; లేక

(సి) పైన చెప్పినట్టి ఏదేని అచ్చుదిమ్మెను, ముద్రను, లేక స్టాంపును శాసనసమ్మతమైన ప్రాధికారముగాని కారణముగాని లేకుండ తయారుచేయుచో, లేక విక్రయించుచో లేక విక్రయించుటకై తన స్వాధీనమునందు కలిగియున్నచో,

అతడు ఈ పరిచ్ఛేదము క్రింది అపరాధము చేసినవాడగును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింది అపరాధము చేసిన వ్యక్తి, మూడు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో లేక జుర్మానాతో లేక ఈ రెండింటితో శిక్షింపబడగియుండును.

(4) 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లోని నిబంధనలు, ఆ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగు అపరాధముల కొరకైన అభియోగములలో రాజ్య భద్రతకుగాని హితములకుగాని భంగకరమగు ప్రయోజనమును రుజువుచేయు నిమిత్తము వర్తించు రీతిగానే ప్రభుత్వ నౌకా, సైనిక, లేక వైమానిక బలముల వ్యవహారముల సంబంధమున లేక ఏదేని రహస్య అధికారిక సంకేతము సంబంధమున ఈ పరిచ్ఛేదము క్రింది అపరాధముల కొరకైన అభియోగములలో, రాజ్య భద్రతకు లేక హితములకు భంగకరమగు ప్రయోజనమును రుజువుచేయు నిమిత్తము వర్తించును.

పోలీసు అధికారుల లేక సంఘ సాయుధ బలముల సభ్యుల పనిలో జోక్యము కలుగజేసు కొనుట.

7. (1) ఏదేని నిషిద్ధ స్థలము సమీపములోనున్న ఏ వ్యక్తియు ఆ నిషిద్ధ స్థలమునకు సంబంధించి కాపలా, పహరా, గస్తీ, లేక అటువంటి ఇతర కర్తవ్యము నిర్వహించుచున్న ఏ పోలీసు అధికారికిగాని సంఘ సాయుధబలముల సభ్యునికిగాని అటంకము కలిగించరాదు, ఎరిగియుండియు అతనిని తప్పుదారి పట్టించరాదు లేక ఇతర విధముగా అతని పనిలో జోక్యము కలుగజేసుకొనరాదు.

(2) ఏ వ్యక్తియైనను, ఈ పరిచ్ఛేదపు నిబంధనలను ఉల్లంఘించు కార్యమును చేయుచో అతడు మూడు సంవత్సరముల దాక ఉండగల కారావాసముతో లేక జుర్మానాతో లేక ఈ రెండింటితో శిక్షింపబడగియుండును.

అపరాధములు చేయుటను గూర్చి సమాచారమును ఈయవలసిన కర్తవ్యము.

8. (1) పోలీసు సూపరింటెండెంటుగాని ఈ విషయమున పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలుచే లేక కమీషనరుచే అధికారముపొందిన ఇనస్పెక్టరు కంటె తక్కువకాని హోదాగల పోలీసు అధికారిగాని కాపలా, పహరా, గస్తీ లేక అటువంటి ఇతర కర్తవ్యము నిర్వహించుచున్న సంఘ సాయుధబలములయొక్క ఎవరేని సభ్యుడుగాని అడిగిన మీదట అతనికి, 3వ పరిచ్ఛేదము క్రింద లేక 9వ పరిచ్ఛేదముతో కలిపి చదువనగు 3వ పరిచ్ఛేదము క్రింద ఏదేని అపరాధమునకు లేక అనుమానించిన అపరాధమునకు సంబంధించి తన అధికారాధీనములోనున్న ఏ సమాచారమునైనను అంద చేయుట, మరియు అట్టి సమాచారమును అందజేయు నిమిత్తము నిర్దిష్టపరచినట్టి యుక్తమైన వేళలోను అట్టి స్థలములోను హాజరుకావలెనని కోరియుండి, యుక్తమైన ఖర్చులను ఈయజూపిన మీదట అట్లు హాజరగుట ప్రతియొక వ్యక్తి కర్తవ్యమై యుండును.

(2) ఏ వ్యక్తియైనను పైన చెప్పినట్లు ఏదేని అట్టి సమాచారమును అంద చేయనిచో లేక హాజరుకానిచో అతడు మూడు సంవత్సరములదాక ఉండగల కారావాసముతో లేక జుర్మానాతో లేక ఈ రెండింటితో శిక్షింపబడగియుండును.

ప్రయత్నములు అపరాధ ప్రేరణలు, మొదలగునవి.

9. ఈ చట్టము క్రింది ఏదేని అపరాధమును చేయుటకు ప్రయత్నించు లేక దుష్ప్రేరణచేయు వారెవరైనను, అతడు అట్టి అపరాధము చేసియుండిన ఎట్లో అదే శిక్షలో శిక్షింపబడగియుండును మరియు అదే రీతిగా చర్యతీసికొనుటకు అతడు పాత్రుడైయుండును.

గూఢచారులకు ఆశ్రయము ఇచ్చినందుకు శాస్తి.

10. (1) ఏ వ్యక్తియైనను, 3వ పరిచ్ఛేదము క్రిందగాని 9వ పరిచ్ఛేదముతో కలిపి చదువనగు 3వ పరిచ్ఛేదము క్రిందగాని ఏదేని అపరాధము చేయనున్నాడని లేక చేసినాడని తాను ఎరిగియున్నట్టి లేక చేయనున్నాడనుకొనుటకు లేక చేసినాడనుకొనుటకు తనకు యుక్తమైన ఆధారములు ఉన్నట్టి ఏ వ్యక్తికైనను ఎరిగియుండియు ఆశ్రయ మిచ్చుచో, లేక తన ఆక్రమణలోనున్న లేక తన నియంత్రణ క్రింద నున్న ఏదేని ఆవరణలో అట్టి వ్యక్తులు కలిసికొనుటకు లేక సమావేశమగుటకు ఎరిగియుండియు అనుమతించుచో అతడు ఈ పరిచ్ఛేదము క్రింది అపరాధము చేసినవాడగును.

(2) పోలీసు సూపరింటెండెంటుగాని ఈ విషయమున పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలుచే లేక కమీషనరుచే అధికారముపొందిన ఇనస్పెక్టరు కంటె తక్కువకాని హోదా గల ఇతర పోలీసు అధికారిగాని అడిగినమీదట అతనికి, పైన చెప్పినట్టి ఎవరేని వ్యక్తి లేక వ్యక్తులకు సంబంధించి తన అధికారాధీనములోగల ఏ సమాచారమునైనను అందజేయుట అట్టి వ్యక్తికి ఆశ్రయమిచ్చిన లేక అట్టి వ్యక్తులు కలిసికొనుటకు లేక సమావేశమగుటకు అనుమతించిన ప్రతియొక వ్యక్తి కర్తవ్యమైయుండును; ఏ వ్యక్తియైనను అట్టి ఏదేని సమాచారము ఈయనిచో అతడు ఈ పరిచ్ఛేదము క్రింది అపరాధము చేసినవాడగును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింది అపరాధము చేసిన వ్యక్తి మూడు సంవత్సరముల దాక ఉండగల కారావాసముతో లేక జుర్మానాతో లేక ఈ రెండింటితో శిక్షింపబడగి యుండును.

సోదా వారంటులు.

11. (1) ప్రమాణముచేసి అందజేసిన సమాచారమునుబట్టి, ఈ చట్టము క్రింది ఏదేని అపరాధము జరిగినదని లేక జరుగనున్నదని అనుమానించుటకు యుక్తమైన ఆధారము ఉన్నదని ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు, మొదటి తరగతి మేజిస్ట్రేటు లేక సబ్–డివిజనలు మేజిస్ట్రేటు తృప్తిచెందినచో ఆ మేజిస్ట్రేటు, ఒక సోదా వారంటు ఇచ్చి, ఆ వారంటులో పేర్కొనిన ఏదేని ఆవరణలోగాని స్థలములోగాని ఏ సమయమునన్నైనను, అవసరమైనచో బలమునుపయోగించి ప్రవేశించుటకు, ఆ ఆవరణను లేక స్థలమును మరియు అందు కనుగొనిన ప్రతి వ్యక్తిని సోదా చేయుటకు, మరియు అతనికి ఆ

అవరణలో లేక స్థలములో లేక ఆ వ్యక్తివద్ద దొరికినట్టిదియు ఈ చట్టము క్రింద అపరాధము జరిగినదనుటకు లేక జరుగనున్నదనుటకు సాక్ష్యముగా ఉన్నట్టిదియు అయిన, మరియు దేని విషయములో లేక దేనికి సంబంధించి ఈ చట్టము క్రింద అపరాధము జరిగినదని లేక జరుగనున్నదని అనుమానించుటకు యుక్తమైన ఆధారము ఉన్నదో అట్టిదియు అయిన ఏదేని స్కెచ్, ప్లాన్, మోడల్, వస్తువు, నోటు లేక దస్తావేజు లేక అటువంటి దానిని దేనినైనను అధిగ్రహించుటకు పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి కంటె తక్కువకాని హోదాగల ఆ వారంటులో పేర్కొనిన ఎవరేని పోలీసు అధికారికి ప్రాధికారము నొసగవచ్చును.

(2) విషయము మిక్కిలి అత్యవసరమైనదనియు రాజ్య హితము దృష్ట్యా వెంటనే చర్యతీసికొనుట అవసరమనియు, సూపరింటెండెంటు కంటె తక్కువకాని హోదాగల ఎవరేని పోలీసు అధికారికి కాన్పించినయెడల అతడు తన చేవ్రాలుతో వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా ఏ పోలీసు అధికారికైనను, ఈ పరిచ్ఛేదము క్రింద ఒక మెజిస్ట్రేటు వారంటు ద్వారా ఈయదగినటువంటి ప్రాధికారము నొసగవచ్చును.

(3) ఎవరేని పోలీసు అధికారి ఉపపరిచ్ఛేదము (2) క్రింద చర్యతీసుకొనిన యెడల, అతడు, వీలైనంత శీఘ్రముగా అట్టి చర్యను గురించి ప్రెసిడెన్సీ పట్టణములో ముఖ్య ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుకు అట్టి పట్టణము వెలుపల జిల్లా లేక సబ్ డివిజనలు మేజిస్ట్రేటుకు రిపోర్టు చేయవలెను.

12. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 యొక్క 337వ పరిచ్ఛేదపు నిబంధనలు, ఏడు సంవత్సరములదాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపదగు అపరాధము విషయములో వర్తించునట్లుగనే, 3వ పరిచ్ఛేదము క్రిందగాని 5వ పరిచ్ఛేదము క్రిందగాని 7వ పరిచ్ఛేదము క్రిందగాని లేక 9వ పరిచ్ఛేదముతో కలిపి చదువనగు సదరు పరిచ్ఛేదములు 3,5 మరియు 7లో దేని క్రిందగాని శిక్షింపదగు అపరాధము విషయములో వర్తించును.

1898లోని 5వ చట్టము యొక్క 337వ పరిచ్ఛేదపు నిబంధనలు 3వ, 5వ మరియు 7వ పరిచ్ఛేదము క్రింది అపరాధములకు వర్తించుట.

13. (1) జిల్లా లేక ప్రెసిడెన్సీ మెజిస్ట్రేటు న్యాయస్థానము కంటె తక్కువదియు (సముచిత ప్రభుత్వము నుండి ఈ విషయమున ప్రత్యేకముగా అధికారము పొందిన మొదటి తరగతి మెజిస్ట్రేటు న్యాయస్థానము కానట్టిదియు [illegible]) అగు ఏ న్యాయస్థానముగాని ఈ చట్టము క్రింది ఏ అపరాధమును [illegible] గురించియైనను విచారణ జరుపరాదు.

అపరాధముల విచారణపై నిర్బంధన.

(2) ఈ చట్టము క్రింది అపరాధమునకై ఒక మెజిస్ట్రేటు సమక్షమున విచారణకులోనైయున్న ఏ వ్యక్తియైనను సెషన్సు న్యాయస్థానము విచారణ జరుపవలెనని, ఆరోపణను రూపొందించుటకు పూర్వము ఎప్పుడైనను కోరుచో, మెజిస్ట్రేటు, ఆ నిందితుని ఉన్మోచించననిచో ఆ కేసును, అది కేవలము సెషన్సు న్యాయస్థానము మాత్రమే విచారణ జరుపవలసిన కేసు కానప్పటికిని, విచారణకై [illegible] ఆ న్యాయస్థానమునకు పంపవలెను.

(3) ఏ న్యాయస్థానముగాని ఈ చట్టము క్రింది ఏ అపరాధమునైనను, సముచిత ప్రభుత్వముయొక్క లేక ఈ విషయమున సముచిత ప్రభుత్వము నుండి అధికారము పొందిన ఎవరేని అధికారియొక్క ఉత్తరువు ననుసరించి లేక అట్టి ప్రభుత్వము నుండి లేక అధికారి నుండి పొందిన ప్రాధికారము క్రింద చేసిన ఫిర్యాదుపై తప్ప, సంజ్ఞానము చేయరాదు.

(4) ఈ చట్టము క్రింది అపరాధమునకై ఎవరేని వ్యక్తిపై విచారణ జరుపు నిమిత్తము ఆ అపరాధము వాస్తవముగా జరిగిన స్థలములోగాని భారతదేశములో ఆ అపరాధి ఎచట దొరికినాడో అట్టి ఏదేని స్థలములోగాని జరిగినట్లు భావింపవచ్చును.

(5) ఈ పరిచ్ఛేదములో, సముచిత ప్రభుత్వము అనగా-

(ఏ) నిషిద్ధ స్థలమునకుగాని విదేశీ శక్తికిగాని సంబంధించనట్టి 5వ పరిచ్ఛేదము క్రింది ఏవేని అపరాధముల విషయములో రాజ్యప్రభుత్వము అనియు,

(బీ) ఏదేని ఇతర అపరాధము విషయములో కేంద్రప్రభుత్వము అనియు,

అర్థము.

చర్యల నుండి ప్రజలను 1* అపవర్జించుట.

14. ఏవేని చర్యలు జరుగునప్పుడు జనులు ప్రవేశించరాదను ఉత్తరవుచేయుటకు న్యాయస్థానమునకుగల ఏవేని అధికారములకు అదనముగాను అట్టి అధికారములకు భంగము కలుగకుండను, ఈ చట్టము క్రింది అపరాధమునకై ఎవరేని వ్యక్తిపై న్యాయస్థానము సమక్షమునగల చర్యలలో లేక అపీలులోని చర్యలలో లేక ఈ చట్టము క్రింద ఎవరేని వ్యక్తిపై జరుగుచున్న విచారణలో 2*ప్రాసిక్యూషను, ఆ చర్యలలో ఇచ్చిన ఏదేని సాక్ష్యమును లేక చేసిన ఏదేని కథనమును ప్రచురించుట రాజ్య భద్రతకు భంగకరమనియు ఆకర్ణనలోని ఏదేని భాగములో జనులందరినిగాని వారిలో కొందరిని గాని ప్రవేశించనీయరాదని దరఖాస్తుచేసినచో, న్యాయస్థానము అట్లని ఉత్తరువు చేయవచ్చును; కాని ఏ సందర్భములోనైనను, దండనోత్తరువును జనుల సమక్షములోనే చేయవలెను.

కంపెనీలచే అపరాధములు.

15. (1) ఈ చట్టము క్రింది అపరాధముచేయు వ్యక్తి కంపెనీయైనచో, అపరాధము జరిగినప్పుడు, ఆ కంపెనీయొక్క వ్యాపార నిర్వహణ భారమునువహించి దానికై కంపెనీకి ఉత్తరదాయియైయుండిన ప్రతి వ్యక్తియు మరియు ఆ కంపెనీయు ఆ అపరాధమును చేసినట్లు భావించవలెను. మరియు తదనుసారముగ చర్యలు జరుపబడి, శిక్షింపబడుటకు లోనుకావలెను:

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండ అపరాధము జరిగినదనిగాని అట్టి అపరాధ నివారణకై తగు జాగ్రత్త అంతయు తాను తీసికొనినట్లుగాని రుజువు చేసినచో ఈ ఉపపరిచ్ఛేదములో నున్నదేదియు అతనిని ఈ చట్టము క్రింద నిబంధించి నట్టి శిక్షకు పాత్రునిచేయదు.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికిని, ఈ చట్టము క్రింది అపరాధము ఒక కంపెనీ చేసియుండి ఆ అపరాధము ఆ కంపెనీయొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి సమ్మతితో లేక మౌనానుకూలతతో జరిగినదని లేక అతని నిర్లక్ష్యమువలన జరిగినదని రుజువైనయెడల, ఆ డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడ ఆ అపరాధము చేసినట్లు భావించవలెను, మరియు తదనుసారముగ చర్యలు జరుపబడి, శిక్షింపబడుటకు పాత్రుడగును.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము-

(ఏ) "కంపెనీ" అనగా 3*నిగమనికాయము అని అర్థము, ఈ పదపరిధిలో ఫర్మ, లేక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బీ) ఫర్మకు సంబంధించి "డైరెక్టరు" అనగా ఫర్మలోని భాగస్వామి అని అర్థము.

రద్దు.

16. రద్దుచేయు చట్టము, 1927 (1927లోని 12) యొక్క పరిచ్ఛేదము 2 మరియు అనుసూచి ద్వారా రద్దుచేయనైనది.

---

1* మినహాయించుట. 2* అభియోగపక్షము. 3* బాడీ కార్పొరేటు.